




# EVENING EDITION


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4 PM
www.suryaa.com

శుక్రవారం
10 మే 2024
పేజీలు: 02


## పాయింట్స్ టేబుల్

| టీమ్ | ఆడినవి | గెలిచినవి | ఓడినవి | రన్ రేట్ | పాయింట్స్ |
|---|---|---|---|---|---|
| కోల్‌కతా | 11 | 8 | 3 | 1.45 | 16 |
| రాజస్థాన్ | 11 | 8 | 3 | 0.47 | 16 |
| హైదరాబాద్ | 12 | 7 | 5 | 0.40 | 14 |
| చెన్నై | 11 | 6 | 5 | 0.70 | 12 |
| ఢిల్లీ | 12 | 6 | 6 | -0.31 | 12 |
| లక్నో | 12 | 6 | 6 | -0.76 | 12 |
| బెంగళూరు | 12 | 5 | 7 | 0.21 | 10 |
| ముంబై | 12 | 4 | 8 | -0.21 | 8 |
| పంజాబ్ | 12 | 4 | 8 | -0.42 | 8 |
| గుజరాత్ | 11 | 4 | 7 | -1.32 | 8 |

## నేటి మ్యాచ్

గుజరాత్ X చెన్నై

అహ్మదాబాద్, రా.7.30

## ఢిల్లీలో సిరా గుర్తు చూపించు..
# ఫ్రీ రైడ్ పొందు




ఢిల్లీ ఓటర్లకు శుభవార్త. మే 25న ఓటింగ్ వేళ పోలింగ్ బూత్‌ల నుంచి ఓటర్లు వారి ఇళ్లకు ఉచితంగా బైక్ ట్యాక్సీ సౌకర్యాన్ని పొందవచ్చు. ఈ మేరకు ర్యాపిడో కంపెనీతో ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాపిడో బైక్ ట్యాక్సీ ఎక్కేవారు తప్పకుండా తమ వేలిపై ఉన్న సిరా గుర్తును చూపించాల్సి ఉంటుంది. అలాగే ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్‌ను అందించి, ఉచిత రైడ్‌ను ప్రారంభించవచ్చు.

## పదిలో 625/625 మార్కులు.. అదరగొట్టిన రైతు బిడ్డ



కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లాకు చెందిన అంకిత కొసప్ప ఇటీవల వెలువడిన ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షల ఫలితాల్లో 625/625 మార్కులతో అదరగొట్టారు. ముధోల్ తాలుకాలో ఉన్న మొరార్జీ దేశాయ్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న బాలిక.. ఇంజినీరింగ్ పూర్తి చేశాక ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని చెబుతున్నారు. కాగా అంకిత తండ్రి బసప్ప రైతు కాగా.. తల్లి గృహిణి. కర్ణాటకలో ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు మార్చిలో జరిగాయి.



ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక దౌర్జన్యం కేసులో

## ఊహించని ట్విస్ట్..

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ స్కాండల్ కేసులో ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది. పోలీసులమని చెప్పకుంటూ కొందరు తనతో బలవంతంగా రేవణ్ణపై కేసు పెట్టించారని బాధిత మహిళ ఒకరు ఆరోపించడం సంచలనంగా మారింది. ఈ విషయాన్ని జాతీయ మహిళా కమిషన్ స్వయంగా ప్రకటించింది. కేసులో ఫిర్యాదు చేసిన మహిళల్లో ఒకరు తనను బెదిరించి రేవణ్ణపై అసత్య ఆరోపణలు చేయించారని తమతో చెప్పినట్లు కమిషన్ తెలిపింది. ఈ నేపథ్యంలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్ డీ కుమారస్వామి గురువారం తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేసిన సిట్ బాధితులను బెదిరిస్తోందని, తమ పార్టీపై బురదజల్లేందుకు మహిళలతో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా ప్రకటనలు చేయకపోతే వ్యభిచారం కేసులు పెడతామంటూ సిట్ ఆఫీసర్లు బాధితులపై బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు.

# కృష్ణమ్మ మూవీ రివ్యూ



తెలుగు సినిమా ఇండస్ట్రీలో వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించే నటుడు ఎవరైనా ఉన్నారు అంటే అది సత్యదేవ్ అనే చెప్పాలి. తన 10 సంవత్సరాల కెరియర్ లో ఆయన ఇప్పటివరకు చాలా రకాల పాత్రలను పోషించాడు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూ ప్రేక్షకులను మైమరపింపజేశాడు. ఇక అలాగే విలన్ పాత్రలను కూడా చేసి అందులో తన నట విశ్వరూపాన్ని చూపించాడు. అలాంటి సత్య దేవ్ ఇప్పుడు కృష్ణమ్మ అనే ఒక సినిమాలో నటించి ప్రేక్షకుల మెప్పు పొందడానికి ఈరోజు థియేటర్లోకి వచ్చాడు. మరి ఈ సినిమా ఆశించిన మేరకు విజయం సాధించిందా సత్యదేవ్ ఈ సినిమాతో ఫుల్ టైం హీరోగా మారనున్నాడా అనే విషయాలను మనం ఒకసారి బ్రీఫ్ అనాలసిస్ ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

కథ

250 మంది కుటుంబాలు ఉన్న ఇచ్చి పేట అనే గ్రామంలో 1000 పైగా కేసులు అయితే ఉంటాయి. కొంతమంది వీళ్లను కొన్ని కేసుల్లో ఇరికిస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ ఉంటారు. ఇక అలాంటి క్రమంలోనే భద్ర తన ఫ్రెండ్స్ కూడా ఒక కేసులో ఇరికించబడతారు. ఇక వీళ్ళకి ముందు వెనక ఎవరూ లేరు కాబట్టి వీళ్ళని ఏం చేసినా ఎవరు ఏమి చేయలేరు అనే ఉద్దేశ్యం తోనే కొంతమంది కావాలని వీళ్లను కేసుల్లో ఇరికించి జైలుకు పంపిస్తారు. ఇక అక్కడి నుంచి అణిచివేతకు గురవుతున్న వీళ్ళు తిరుగుబాటు చేస్తారు. మరి ఆ తిరుగుబాటులో వీళ్లపైన అధికారాన్ని చెలాయించే వారిని హతం చేశారా లేదా వీళ్లే అంతమయ్యారా అనేది తెలియాలంటే మీరు తప్పకుండా ఈ సినిమా చూడాల్సిందే.

విశ్లేషణ

ఇక ఈ సినిమా విశ్లేషణ విషయానికి వస్తే దర్శకుడు వివి గోపాలకృష్ణ రాసుకున్న కథలో కన్ఫ్లిక్ట్ అయితే చాలా బాగుంది. ఇక కొన్ని క్యారెక్టర్స్ ని రా గా రాసుకున్నాడు. అందులో హీరో భద్ర క్యారెక్టర్ ఒకటి..మంచి మాత్రమే తెలిసిన భద్ర చేత కత్తి పట్టించడానికి రాసుకున్న సీన్లు చాలా బలంగా ఎలివేట్ అయ్యాయనే చెప్పాలి. ఎక్కడైతే మనం అణిచివేతకు గురవుతామో అక్కడి నుంచి ఒక కొత్త ఉద్యమం స్టార్ట్ అవుతుంది అనే పాయింట్ ను రైజ్ చేస్తూ ఈ సినిమా వచ్చింది. అయితే ఇప్పటివరకు ఇలాంటి కథలతో చాలా సినిమాలు వచ్చాయి. ఇక ఒక్కొక్క సినిమా ఒక్కొక్క రకం గా వాళ్ల కథలను ప్రజంట్ చేశాయి. ఇక ఈ సినిమా కూడా చాలా కొత్తగా ఉందనే చెప్పాలి.

సెకండ్ హాఫ్ లో వచ్చే కొన్ని సీన్స్ అయితే సినిమాకి చాలా బాగా హెల్ప్ అయ్యాయి. నిజానికి సెకండాఫ్ లో వచ్చే ఒక యాక్షన్ ఎపిసోడ్ ను ప్రేక్షకులు విపరీతంగా ఎంజాయ్ చేస్తారు. నిజానికి యాక్షన్ సీక్వెన్స్ సినిమా చూసే ప్రేక్షకుడికి ఎక్కాలి అంటే అందులో ఉన్న కోర్ ఎమోషన్ అనేది చాలా స్ట్రాంగ్ గా ఉండాలి. అలాంటప్పుడే ఆ సినిమాను ప్రేక్షకులు ఎంజాయ్ చేయగలుగుతారు. ఇక దీన్ని బాగా అబ్జర్వ్ చేసిన డైరెక్టర్ గోపాలకృష్ణ కోర్ ఎమోషన్ ని పండించడంలో కొంత వరకు సక్సెస్ అయ్యాడు. ఇక సత్యదేవ్ యాక్టింగ్ కూడా సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళిందనే చెప్పాలి. ఇక మీనా క్యారెక్టర్ ని పోషించిన అతిరా రాజ్ క్యారెక్టర్ లో వేరియేషన్స్ అనేవి చాలా బాగా రాసుకున్నారు. ఒక రకంగా ఆమె క్యారెక్టర్ కూడా సినిమాకి చాలా ప్లస్ అయింది.

అయితే ఫస్ట్ ఆఫ్ లో సినిమా స్టార్ట్ అయిన వెంటనే క్యారెక్టర్స్ ఎస్టాబ్లిష్మెంట్ కోసం కొంచెం టైం తీసుకోవడం అనేది సినిమా చూసే ప్రేక్షకుడిని కొంతవరకు బోర్ గా ఫీల్ అయ్యేలా చేస్తుంది. అయినప్పటికీ ఆ తర్వాత సినిమా చాలా ఫాస్ట్ గా వెళుతూ ఉంటుంది...ఇక ఈ సినిమాకి ప్రొడక్షన్ వాల్యూస్ కూడా సినిమా స్టాండర్డ్ ను బట్టి చాలా రిచ్ గా ఉన్నాయనే చెప్పాలి... ఇక ఈ సినిమాకి కొరటాల శివ సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం.

ఆర్టిస్టుల పర్ఫామెన్స్

ఆర్టిస్టుల పర్ఫామెన్స్ విషయానికి వస్తే సత్యదేవ్ మరోసారి భద్రగా తన నట విశ్వరూపాన్ని చూపించాడు. సెటిల్డ్ పర్ఫామెన్స్ ఇస్తూ అందులోనే భయం, రౌద్రం లాంటి నవరసాలను పోషిస్తూ ఆయన పండించిన నటన అద్భుతంగా ఉంది. సత్యదేవ్ చాలా మంచి నటుడు అనే విషయం మనందరికీ తెలిసిందే.

ఎందుకంటే ఇంతకుముందు ఆయన చేసిన ప్రతి సినిమాలో కూడా నటన పరంగా చాలా వరకు వైవిధ్యాన్నైతే ప్రదర్శించేవాడు. ఇప్పుడు కూడా అదే పాటర్న్ లో సినిమాని ముందుకు నడిపించడంలో తను చాలా వరకు హెల్ప్ అయ్యాడు. ఇక అతిరా రాజ్, అర్చన అయ్యర్ లాంటి నటీమణులు కూడా వాళ్ళ పాత్రల పరిధి మేరకు ఓకే అనిపించారు. రఘు కుంచే, లక్ష్మణ్ పాత్రలు కూడా సినిమాలో చాలా కీలకంగా ఉన్నాయి. కాబట్టి వీళ్లు చాలా అద్భుతంగా నటించి మెప్పించారనే చెప్పాలి... ఇక మిగిలిన ఆర్టిస్టులందరూ తమ పాత్రల పరిధిని మించకుండా చాలా బాగా నటించి సినిమా బాగా రావడానికి హెల్ప్ చేశారు.

ఇక టెక్నికల్ అంశాల విషయానికి వస్తే కాలభైరవ ఇచ్చిన మ్యూజిక్ సినిమాకి కొంతవరకు హెల్ప్ అయింది. సాంగ్స్ పరంగా చూసుకుంటే అంత పెద్ద ఇంపాక్ట్ లేకపోయినప్పటికీ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లో మాత్రం చాలా వైవిధ్యాన్ని ప్రదర్శించాడు. ఇంతకుముందు తను చేసిన సినిమాలన్నింటి కంటే కూడా ఈ సినిమాలో బ్యాగ్రౌండ్ విషయం లో చాలా కేర్ తీసుకున్నట్టుగా తెలుస్తుంది.



## హాట్ లుక్‌లో సిరి

యూట్యూబర్ గా కెరీర్ ప్రారంభించిన సిరి హనుమంత్ ఇప్పుడు బుల్లితెరపై సూపర్ క్రేజ్ ఉన్న సెలెబ్రెటీగా మారిపోయింది. బిగ్ బాస్ సీజన్ 5 లో సిరి ప్రధాన కంటెస్టెంట్ గా ఆకర్షించింది.యూట్యూబర్ గా కెరీర్ ప్రారంభించిన సిరి హనుమంత్ ఇప్పుడు బుల్లితెరపై సూపర్ క్రేజ్ ఉన్న సెలెబ్రెటీగా మారిపోయింది. బిగ్ బాస్ సీజన్ 5 లో సిరి ప్రధాన కంటెస్టెంట్ గా ఆకర్షించింది. ఆ సీజన్ లో సన్నీ విజేతగా నిలిచాడు. ఆమె స్నేహితుడు షణ్ముఖ్ రన్నరప్ గా నిలిచాడు. చాలా కాలంగా సిరి, శ్రీహాన్ ప్రేమలో ఉన్నారు. అయితే ఆమె బిగ్ బాస్ సీజన్ 5లో షణ్ముఖ్ తో క్లోజ్ గా మూవ్ కావడంతో అనేక రూమర్లు వినిపించాయి. అయితే సిరి ప్రస్తుతం యాంకర్ గా, నటిగా అవకాశాలు అందుకుంటూ కెరీర్ లో ముందుకు సాగుతోంది. సిరి ఈ ఫోజులు వయ్యారాలు ఒలకబోస్తూ యువతని ఆకర్షిస్తోంది.

## ఇద్దరు భార్యలుంటే రూ.2 లక్షలు.. కాంగ్రెస్ అభ్యర్థి వివాదాస్పద వ్యాఖ్యలు



దేశంలో లోక్‌సభ ఎన్నికలకు విడతలవారీగా పోలింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే మూడు దశల్లో పోలింగ్ పూర్తైంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నాయి. అభ్యర్థులు తమ గెలుపు కోసం శాయశక్తులా కృషిచేస్తున్నారు. ఈ క్రమంలో విచ్చలవిడి హామీలు ఇస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.తాజాగా మధ్యప్రదేశ్ రత్లాం లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, కేంద్ర మాజీ మంత్రి కాంతిలాల్ భురియా ఇచ్చిన ఎన్నికల హామీ ఇప్పుడు విస్తుగొలిపేలా ఉంది. గురువారం సైలనాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కాంతిలాల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.లక్ష ఆర్థిక సాయం ఇస్తుందని తెలిపారు. ఆ సొమ్ము నేరుగా మహిళ ఖాతాలో జమఅవుతుందని తెలిపారు.



## కదులుతున్న మెట్రోలో బాలుడిపై లైంగిక వేధింపులు

ఢిల్లీలోని రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్‌లో తాజాగా షాకింగ్ ఘటన జరిగింది. గత శుక్రవారం కదులుతున్న మెట్రో లోనే బాలుడిపై ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. 16 ఏళ్ల బాలుడు ఎక్స్ (ట్విటర్) వేదికగా వరుస పోస్టులు పెట్టాడు. తన ప్రైవేట్ భాగాలను తాకడానికి సదరు వ్యక్తి ప్రయత్నించాడని, మెట్రో రైళ్లు మారే క్రమం లోనూ తనను వెంబడించాడని తెలిపాడు. దీనికి సంబంధించి విచారణ చేపట్టిన పోలీసులు.. నిందితుడు 28 ఏళ్ల జితేందర్ గౌతమ్‌గా గుర్తించారు అరెస్టు చేశారు.



## మోదీ vs పట్నాయక్

లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతున్న ఒడిశాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. 24 ఏండ్లుగా నిరంతరాయంగా అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్‌ను ఈసారి కచ్చితంగా గద్దె దించాలని బీజేపీ పట్టుదలగా ఉంది. మళ్లీ అధికారంలోకి రావడంతో పాటు అత్యధిక లోక్‌సభ స్థానాలను సాధించాలని బిజూ జనతాదళ్ (బీజేడీ) ప్రయత్నిస్తున్నది. ముఖ్యంగా ఒడిశాలో రెండు పార్టీల మధ్య కాకుండా ప్రధాని మోదీ, సీఎం నవీన్ పట్నాయక్ కరిష్మా మధ్య పోటీ నెలకొన్నది. రెండు పార్టీలూ వీరి ఇమేజ్‌తోనే ఓట్లు పొందాలని ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు ఓట్ల శాతాన్ని పెంచుకొని పూర్వవైభవం సాధించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. బీజేపీ, బీజేడీ ఒక్కటేననే వాదనతో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నది. మే 13, 20, 25, జూన్ 1న నాలుగు విడతల్లో ఒడిశాలోని 21 లోక్‌సభ స్థానాలకు, 147 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.



## అనకాపల్లి జిల్లాలో విషాదం విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతి

అనకాపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటన పూడిమడక రొయ్యల చెరువు వద్ద జరిగింది. మత్స్యకారులైన ఇద్దరు యువకులు ఉప్పుగల్లీలను చెరువులో మార్చుతుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుల వివరాలు సేకరించి.. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. దర్యాప్తు కొనసాగుతోంది.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM




## ప్రభాస్ పాత్రపై కన్నప్ప క్లారిటీ

మంచు విష్ణు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్యాన్ ఇండియా రేంజ్ లో నిర్మిస్తున్న కన్నప్ప షూటింగ్ లో ప్రభాస్ అడుగు పెట్టాడు. ఈ సందర్భంగా ఒక ప్రీ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఇప్పటిదాకా డార్లింగ్ చేస్తోంది ఏ పాత్రనే విషయంలో సరైన క్లారిటీ లేదు. ఒకసారి శివుడిగా మరోసారి నందీశ్వరుడిగా చేస్తాడని రకరకాల ప్రచారాలు జరిగాయి. వీటికి దాదాపుగా చెక్ పడినట్టే. ఎందుకంటే పిక్ లో ఉన్న ప్రభాస్ కాళ్ళ మీద కనిపిస్తున్న దుస్తులు పులి చర్మంతో కప్పబడి ఉన్నాయి. అంటే కాలరుద్రుడి వేషధారణ కాబట్టే ఇలా డిజైన్ చేసి ఉంటారని చెప్పొచ్చు. పూర్తి స్టిల్ వస్తే డౌట్లన్నీ తీరిపోతాయి. తక్కువ కాల్ షీట్లలోనే ప్రభాస్ భాగాన్ని పూర్తి చేయబోతున్నారని సమాచారం. కన్నప్ప కథ ప్రకారం శివుడు కేవలం క్లైమాక్స్ లోనే వస్తాడు. కృష్ణంరాజు గారి సినిమాలోనూ ఇదే ఉంటుంది. మధ్యలో సన్నివేశాల అవసరానికి తగ్గట్టు కనిపిస్తాడు తప్పించి మొదటి నుంచి చివరి దాకా కన్నప్ప నివసించే గూడెం, అడవిలోనే మొత్తం స్టోరీ జరుగుతుంది. అలాంటప్పుడు ఎక్కువ కాల్ షీట్లు అవసరం లేదు . దానికి అనుగుణంగానే దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ ప్లాన్.




## లాభాల్లో స్టాక్ మార్కెట్

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. గురువారం భారీ నష్టాలతో ముగిసిన సూచీలు నేడు అంతర్జాతీయ సానుకూల సంకేతాలతో కోలుకున్నాయి. ఉదయం 9.30 గంటలకు సెన్సెక్స్ 247 పాయింట్లు లాభపడి.. 72652 పాయింట్ల వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 87 పాయింట్ల లాభంతో 22045 వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 83.50 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీలో బీపీసీఎల్, ఐటీసీ, బజాజ్ ఆటో, యాక్సిస్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్ షేర్లు లాభాల్లో కొనసాగుతుండగా.. ఇన్ఫోసిస్, ఎల్‌టీఐ మైండ్ టీ, లార్సన్, గ్రాసిమ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. గురువారం అమెరికా మార్కెట్లు లాభాలతో ముగిశాయి. నిన్నటి ట్రేడింగ్‌లో సూచీలు భారీగా పతనం కావడంతో.. నేడు దిగువస్థాయిలో వాటి కొనుగోళ్లు జరుగుతున్నట్లు భావిస్తున్నారు.

# ప్రతినిధి2 రివ్యూ

ఎన్నికల సీజన్ రాగానే రాజకీయం నేపథ్యంలో సాగే సినిమాలు థియేటర్ల ముందుకు వరస కడుతుంటాయి. ప్రేక్షకులంతా అదే మూడ్‌లో ఉంటారు కాబట్టి తగిన సీజన్ ఇదే అని భావిస్తూ దర్శక-నిర్మాతలు రాజకీయ ప్రధానంగా సాగే సినిమాల్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంటారు. ఈసారి ఆ జాబితాలో కనిపించిన కీలకమైన సినిమా... 'ప్రతినిధి2'. నారా రోహిత్ గతంలో చేసిన 'ప్రతినిధి' సినిమాకి కొనసాగింపుగా ఇది రూపొందింది. పాత్రికేయుడు మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహించారు. విడుదలకి ముందే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఈ సినిమా ఎలా ఉంది? ఈ ప్రతినిధి ఎవర తరపున పోరాటం చేశాడు?

కథేంటంటే: నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చి ప్రశ్నించే నిఖార్సయిన జర్నలిస్ట్ చే అలియాస్ చేతన్ (నారా రోహిత్). చిన్నప్పుడు తన జీవితంలో జరిగిన సంఘటనలు ఆయన గమ్యాన్ని నిర్దేశిస్తాయి. ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా పనిచేసే చేతన్‌ని ఎన్.ఎన్.సి ఛానల్ ఏరికోరి సీఈఓగా నియమిస్తుంది. రాజకీయ నాయకులు చేస్తున్న అక్రమాలని చాకచక్యంగా వెలుగులోకి తీసుకొస్తూ వారి జీవితాల్నే ప్రభావితం చేస్తాడు. అదే సమయంలో ముఖ్యమంత్రి ప్రజాపతి (సచిన్ ఖేడేకర్)పై హత్యాయత్నం జరుగుతుంది. మరి ఆ హత్య వెనుక ఉన్నది ఎవరు? సీబీఐ పరిశోధనలో ఎలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి? నారా రోహిత్ చేసిన పోరాటం ఏంటి? తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

ఎలా ఉందంటే:వ్యవస్థని ప్రశ్నించడమే ప్రధానంగా 'ప్రతినిధి' చిత్రం తెరకెక్కింది. అందులో ఓ కామన్ మేన్‌గా కనిపించిన నారా రోహిత్... ఈసారి ప్రజాస్వామ్యానికి మూల స్తంభాల్లో ఒకటైన జర్నలిజంలో ఉంటూ ప్రశ్నించే యువకుడిగా కనిపిస్తాడు. నారా రోహిత్... మూర్తి కలయిక అనగానే సహజంగానే ఇది ఓ పార్టీకి అనుకూలంగా ఉంటుందనే ఓ అంచనాలో ఉంటారు చాలా మంది. కానీ, ఈ కథ అందుకు పూర్తి భిన్నంగా తెరకెక్కింది. ముఖ్యమంత్రి హత్య, ఆ తర్వాత ఆయన కొడుకు ఆ పదవి చేపట్టాలనుకోవడం వంటి విషయాలు




గతంలో తెలుగు రాజకీయాల్లో జరిగిన సంఘటనల్ని గుర్తు చేసినా... దానికంటే కూడా ఫక్తు కమర్షియల్ పొలిటికల్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరపైకి తీసుకొచ్చారు దర్శకుడు. ఏ ఒక్క పార్టీకో ఉపయోగపడే సినిమాగా కాకుండా... జర్నలిజం, రాజకీయ వ్యవస్థల్ని తనదైనకోణంలో ఆవిష్కరించారు. తొలి సగభాగంలో కలం చేతపట్టిన కథానాయకుడు... ద్వితీయార్ధంలో కత్తి పడతాడు. ఆ క్రమంలో చోటు చేసుకునే మలుపులు చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ఆరంభ సన్నివేశాలు కథానాయకుడి పాత్ర నైజాన్ని... జర్నలిజం గొప్పతనాన్ని చాటుతాయి. కథానాయకుడు ఎన్.ఎన్.సి ఛానల్‌లో బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి కథ ఆసక్తికరంగా మారుతుంది. మంత్రి గజేంద్ర (అజయ్ ఘోష్) అరాచకాల్ని ప్రశ్నించి అతని పదవి పోయేలా చేయడం, తర్వాత జరిగే ఉప ఎన్నికల్లో ప్రతిపక్షం నుంచి పోటీ చేసిన నరసింహ (పృథ్వీరాజ్) చేసిన ఆకృత్యాల్ని వెలుగులోకి తీసుకు రావడం... ఆ నేపథ్యంలో పండే డ్రామా సినిమాకి కీలకం. ఓటు విలువని చాటి చెబుతూ తీర్చిదిద్దిన సన్నివేశాలూ చిత్రానికి బలం. విరామ సన్నివేశాలకి ముందు చోటు చేసుకునే మలుపు ద్వితీయార్థంపై ఆసక్తిని పెంచుతుంది. అప్పటిదాకా సహజంగా సాగుతున్నట్టుగా అనిపించిన సినిమా... ఆ తర్వాత కథ, కథనాలు మరీ నాటకీయంగా మారిపోతాయి. ఓ ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌లో బాంబు పేలుడు, ఆ తర్వాత చోటు చేసుకునే పరిణామాలు, కేంద్రమంత్రి స్పందిస్తే తప్ప అవి ఇంటెలిజెన్స్ వ్యవస్థకి తెలియకపోవడం వంటి విషయాలు అసంబద్ధంగా అనిపిస్తూ, సినిమా గతిని మార్చేశాయి. మరీ ఎక్కువ స్వేచ్ఛ తీసుకుని ఆ సన్నివేశాల్ని మలిచినట్టు అనిపిస్తుంది.

ఎవరెలా చేశారంటే: గాఢతతో కూడిన చే తరహా పాత్రలు నారా రోహిత్‌కి బాగా నప్పుతాయి. జర్నలిస్ట్‌గా ఆయన కనిపించిన తీరు, ప్రశ్నించే విధానం ఆకట్టుకుంటుంది. భావోద్వేగాలు, పోరాట సన్నివేశాలపైనా ప్రభావం చూపించాడు. ప్రథమార్ధంలో ఆయన నటన చిత్రానికి హైలైట్. ఆరంభ సన్నివేశాల్లో గెటప్ బాగుంది. కథానాయిక సిరి లెల్లా సినిమా అంతా కనిపించినా, ద్వితీయార్థంలోనే ఆమె కథానాయిక అని తెలుస్తుంది. సచిన్ ఖేడ్కర్, దినేశ్ తేజ్, జిషుసేన్ గుప్తా, అజయ్ ఘోష్, పృథ్వీరాజ్, ఉదయభాను పాత్రలు ఆకట్టుకుంటాయి.




## తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయం..

### తొలి పూజలో పాల్గొన్న ఉత్తరాఖండ్ సీఎం

ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్ నాథ్ ఆలయం తలుపులు ఇవాళ తెరుచుకున్నాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులు అధికారులు తెరిచారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే, శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఇక దాదాపు ఆరు నెలల పాటు మూసి ఉన్న ఈ ఆలయ తలుపులు భక్తుల దర్శనార్థం నేడు తెరిచారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. సుమారు 40 క్వింటాళ్ల పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి క్యూ కట్టి కేదారేశ్వరుడిని దర్శించుకుంటున్నారు.మరోవైపు యమునోత్రి ఆలయం కుండా ఉదయం 7 గంటలకే తెరుచుకుంది. గంగోత్రిఆలయం మాత్రం మధ్యాహ్నం 12:20 గంటలకు తెరుచుకోనుంది. ఇక చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 12న తెరవనున్నట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఛైర్మెన్ అజేంద్ర అజయ్ తెలిపారు.

## నా ప్రమాణ స్వీకారం విశాఖ నుంచే



విశాఖపట్నంలోనే ముఖ్యమంత్రిగా మరోసారి తన ప్రమాణ స్వీకారం జరుగుతుందని సీఎం జగన్ తెలిపారు. "విశాఖ ఏపీలోనే పెద్ద సిటీ. అక్కడ ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రాష్ట్రంలోని ఏ నగరంలోనూ లేదు. విశాఖ నుంచే సీఎం పాలన సాగిస్తే, అప్పుడు విశాఖ నగరం HYD, బెంగళూరు, చెన్నై వంటి వాటితో అభివృద్ధిలో పోటీ పడటానికి తలుపులు తెరచుకుంటాయి. అందుకే నా తదుపరి పాలన విశాఖ నుంచే జరుగుతుంది." అని ఓ ఇంటర్వ్యూలో సీఎం తెలిపారు.

## రాజకీయాలపై చిరంజీవి కీలక ప్రకటన

తనకు పద్మవిభూషన్ రావడం చాలా సంతోషంగా ఉందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తాను ఏ రాజకీయ పార్టీలోనూ లేనని చెప్పారు. తన తమ్ముడు పవన్ కళ్యాణ్ గెలుపు కోసం పని చేస్తున్నానని, అయినప్పటికీ ఎన్నికల ప్రచారానికి రావాలని తనను పవన్ ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని పేర్కొన్నారు.



## 8 మంది పేషెంట్లను వేధించిన న్యూయార్క్ డాక్టర్‌కు శిక్ష

అమెరికాలోని న్యూయార్క్‌కు చెందిన డాక్టర్ 8 మంది రోగులను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దాంట్లో మైనర్లు కూడా ఉన్నారు. చికిత్స పేరుతో అతను అఘాయిత్యాలకు పాల్పడ్డాడు. వంధత్వ చికిత్సలో ప్రసిద్ధుడు అయిన ఆ డాక్టర్.. పేషెంట్లతో ఎగ్జామ్ రూమ్‌లో వంటరిగా గడిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితులను మాస్ట్రుబేట్ చేయమని చెప్పేవాడని, సెక్స్ టాయ్స్‌తో అనవసర పరీక్షలు చేయించేవాడని ఆరోపణలు ఉన్నాయి. 8 మంది పేషెంట్లను వేధించిన కేసుల్లో మొత్తం 13 నేరాభియోగాలు నమోదు అయ్యాయి. అన్నింటిల్లో అతనూ దోషిగా తేలినట్లు మన్‌హటన్ అటార్నీ ఆఫీసు పేర్కొన్నది.

## అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన డీసీఎం.. ముగ్గురు మృతి, 33 మందికి గాయాలు

పిలిభిత్‌లో శుక్రవారం తెల్లవారుజామున మొరాదాబాద్ నుండి డిసిఎం మీదుగా లఖింపూర్ ఖేరీకి వెళ్తున్న కార్మికులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. అస్సాం హైవేపై బిజ్నోర్ గ్రామ సమీపంలో డీసీఎం డ్రైవర్ నిద్రపోయాడు. దీంతో డీసీఎం అదుపు తప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి చెందారు. 33 మందికి పైగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను డీసీఎం నుంచి బయటకు తీసి జిల్లా ఆస్పత్రికి తరలించారు. డీసీఎంలో తీవ్రంగా ఇరుక్కున్న డ్రైవర్‌ను మూడున్నర గంటల తర్వాత బయటకు తీయలేకపోయారు. పరిస్థితి విషమించడంతో జిల్లా ఆస్పత్రికి కూడా తరలించారు. ప్రమాదం జరిగిన తర్వాత హైవేకి ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి. పోలీసులు ధ్వంసమైన వాహనాన్ని బయటకు తీశారు. సమాచారం అందుకున్న డీఎం, ఎస్పీలు కూడా వైద్య కళాశాలకు చేరుకున్నారు. క్షతగాత్రుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డీసీఎంలో దాదాపు 50 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. వీరంతా మొరాదాబాద్ నుంచి లఖింపూర్ ఖేరీకి వెళ్తున్నారు. ఇటుక బట్టీలో కూలీగా పనిచేసేవాడు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.



## హాట్ లుక్‌లో శివంగి జోషి

టీవీ సీరియల్ యే రిష్తా క్యా కెహ్లాతా హైనీ నైరా అకా శివంగి జోషి ఇటీవల సోషల్ మీడియాలో చాలా అందమైన చిత్రాలను పంచుకున్నారు. ఈ చిత్రాలు వేగంగా వైరల్ అవుతున్నాయి, ఈ చిత్రాలలో నటి శివంగి జోషి తన తాజా చిత్రాలను టీవీ సీరియల్‌లో పంచుకున్నారు. నటి శివంగి జోషి యొక్క ఈ చిత్రాలు ఇంటర్నెట్ ప్రపంచంలోకి వచ్చిన వెంటనే, కలకలం రేపింది. శివంగి జోషి యొక్క ఈ చిత్రాలపై అభిమానులు కూడా భారీగా వ్యాఖ్యానించడం ప్రారంభించారు. యే రిష్తా క్యా కెహ్లాతా హై నైరా యొక్క హాట్ లుక్ అభిమానుల హృదయాల్లో స్థిరపడింది, ఈ చిత్రాలు ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నాయి.